# నారి

ఉపద్రష్ట కృష్ణమూర్తి

★

ముక్తిదేవి—అదే కుమారి ముక్తి శ్రీవాస్తవ—కాలేజీలో కాలు పెట్టినరోజునుంచీ కాలేజీలో ఓ రకమైన గందరగోళం బయలుదేరింది. ఆమె ముఖం అందమైంది అయితే పచ్చని దబ్బపండు ఛాయ కాదామె ముఖవర్ణం— స్నో, క్రీము, పౌడరు ఆరారగా పట్టించినకొద్దీ ఆమె ముఖంలోకి ఓ వింత కాంతి వచ్చింది అయినా కూడా ఆమె అందకత్తెలలోనే లెక్క. ఆమె కండ్లు విశాలమైనవి. కారు మేఘాలవంటి కేశపాశ మామెది. లేచివుళ్లవంటి కాంతిగల దామె శరీరం. ఆమె యౌవనం వర్ష కాలపు నదివలె పరిపూర్ణమైనది అంతేకాక ఆమె పోషణ, భద్రత, అలవాట్లు ఆమె సౌందర్యానికి వన్నె తెచ్చాయి— ఆమె కాలేజీకి వచ్చిన నాడు—ప్రొఫెసర్లు, విద్యార్థులు కూడ ఆమె బుద్ధినిశితత్వాన్నీ, ఆ దీప్తిమంతాలైన నేత్రాలనూ చూచి దిగ్భ్రాంతులైపోయారు

ముక్తి కాలేజీలో ప్రవేశిస్తూనే విద్యార్థులతో యుద్ధం ప్రకటించింది. ఆమె కాలేజీలోని విద్యార్థినుల నందరినీ ఒకటిగా చేసి ఒక జట్టు స్థాపించింది. మగపిల్లలపట్ల నాన్-కో ఆపరేషను ఉద్యమం ప్రారంభించింది ఆమెకు తన క్లాసులోని విద్యార్థులందరికంటె ఎక్కువ మార్కులు వచ్చేవి డిబేట్లలో కూడా ఆమె పురుషులచేత నిర్మించబడ్డ ప్రస్తుత సంఘాన్ని ఘాటుగా విమర్శించేది నిందించేది

"ఈ సంఘం మగవాళ్లకు అనవసరమైన ఆధిక్యతనిస్తూంది. ఆడవాళ్లకంటె ఎక్కువ ఆధిక్యత సౌకర్యాలు పొందడానికి మగవాళ్లకు ఉన్న విశేషం ఏమిటి? ఒక మగవాడు అన్యాయం చేసికూడా నిక్షేపంలా ఉండగలడు. కాని ఒక ఆడపిల్ల పేరు అసత్యమైన వదంతులవల్లనైనా సరే చెడుగా వినబడితే చాలు! ఇక దానికి సంఘంలో గౌరవంగాని క్షమాభిక్ష కాని లేకుండాపోతుంది. ఇది ఎందువల్ల ఆడపిల్లలు తమను తామే చులకచేసేసుకోవడమే దీనికి కారణంగా కనబడుతూంది. మగవాళ్లమీద ఆధారపడి ఉండడమన్నే దురలవాటు వారినీ అధోగతికి తెచ్చింది. మగవాళ్లు పెళ్లి చేసుకోవాలంటే ఆడపిల్లల్ని లక్షమందినికూడా వారిఎదుట హాజరు పరచగలుగుతున్నారు. కాని ఎన్నుకోవడానికి ఆడపిల్లలయెదుట మగపిల్లలు ఎప్పుడూ హాజరుకారు! మగవాళ్లు ఎన్నిసార్లైనా పెళ్లి చేసుకోవచ్చు! కాని ఆడది విధవ అవడంకంటె వేరేమార్గంలేదు! యవ్వనం రాకముందే మొగుడు చచ్చినాసరే, నిండు యవ్వనంలో ఉండగా భర్త పరలోకానికి పోయినాసరే! ఆడపిల్లలపట్ల ఎందుకింత అన్యాయం? ఆడపిల్లలు ఎన్నటికీ మగపిల్లల చేతులలోని కీలుబొమ్మలుగా ఉండజాలరు! వాళ్ళకున్న అధికారాన్ని వారు చూపిస్తారు! తాము పురుషుల చేతులలోని ఆటబొమ్మలం కామని వారు ఋజువు చేస్తారు! వాళ్ళలో మా ప్రాణం ఉంది! ఆ ప్రాణాన్ని నిలుపుకోవడానికి, హాయిగా జీవించడానికి, వారికి స్వాతంత్ర్యం కావాలి! ఆనందం కావాలి! స్వేచ్ఛ కావాలి!" అని ఉపన్యాసాలిచ్చేది.

మాట్లాడుతూ మాట్లాడుతూ ఉండగానే ముక్తి ముఖం ఎర్రబడిపోయేది. ఆమె జట్టులోని పిల్లలు ఆమె మాటలు విని ఉద్రేకంతో పళ్లతో పెదవుల్ని బిగించేవారు.

రోజులు గడుస్తున్నాయి. మగపిల్లల మనస్సులలో పరాజయ దుఃఖం దినదినాభివృద్ధి పొందుతూంది.

ఒకనాడు—

ప్రొఫెసరు రాధారమణరావు సాహిత్యం క్లాసు తీసుకున్నారు. ఇంతలో హఠాత్తుగా ముక్తి ప్రక్కన కూర్చున్న ఒక పిల్ల పెద్దగా అరిచి, భయంతో దగ్గరగా కూర్చున్న ఒక విద్యార్థి కుర్చీమీదకు దూకింది

ప్రొఫెసర్ రాధారమణరావు మహా చెడ్డవాడు. లెక్చర్ ఆపివేసి ఆ కూర్చున్న అమ్మాయిని అడిగాడు "ఏమిటి నీ ఉద్దేశ్యం? క్లాసులో అల్లరి చేయకూడదని తెలియదా మిస్ విమలా?"

విమల ఆ పిల్లవాడి కుర్చీమీద ఇంకా కూర్చునే ఉంది. "నా డెస్కులో తేలు ఉంది!" అన్నదామె.

ప్రొఫెసరుగారి మొహం కోపంతో ఎర్రబడిపోయింది.

* ఆనందవాణి

ఆయన శ్లేషగా అన్నాడు "అయితే ఇంకో ఓటు కూర్చో! అంతేగాని క్లాసులో అందరి ముందూ ఈ ప్రదర్శనం బాగుండలేదు!"

విమల, ముక్తి సీటుదగ్గరే ఎట్లాగో వెళ్ళి కూర్చుంది.

ప్రొఫెసరుగారు జగదీశ్వరరావుతో "ఆ తేలుని తీసికెళ్ళి బయట పారవేసి రారా!" అన్నారు. జగదీశ్ వెంటనే ఆయన ఆజ్ఞను నెరవేర్చాడు.

అదేం మహాశ్చర్యం కూడా కాదు. ఆ తేలుకి కొండెంలేదని అతనికి తెలుసు! ఆ తేలుని విద్యార్థులే పెట్టారనడంలో సందేహం లేదు. విమలని గోలచెయ్యాలని వాళ్ళ అభిప్రాయం కాదు. ముక్తిని బెదరగొట్టాలని చేసిన పని అది! కాని ముక్తి డెస్కులోనుంచి వెళ్ళి, విమల డెస్కులో చేరిందా తేలు!

ముక్తి అంతా తెలుసుకుంది. ఆడపిల్లల్ని ఈ విధంగా అవమానంచేయడంపట ఆమె లోలోపల మండిపడుతూంది.

ప్రొఫెసర్ రాధారమణరావు కోపం ఇంకా చల్లారలేదు. ఆయన ఇంకా చెబుతున్నాడు "ఆడపిల్లలు మగపిల్లలపట విరోధభావంతో ఉండడం మంచిదికాదు! ఆడపిల్లలలో సహజంగా లోపించిఉండేది ధైర్యం! చూశారుగా! చివరకు 'ఆడపిల్ల' ననిపించుకుంది!"

ముక్తి సహించలేకపోయిందిక. ఆమె సగం లోనే అన్నసింది "చూడండి! అందరు ఆడపిల్లల్ని మీరట్లా అనలేరు!"

"ఆ విషయం తనంతతానే ఋజువవుతుంది!"

ప్రొఫెసరు రాధారమణ అన్నారు- "ఏమైనా కానీ! మనమిప్పుడు మనపాఠం మొదలెట్టాలి! చాలా టైము పాడయిపోయింది!"

... ... ...

ఈసారి ముక్తిశ్రీ సావిత్రి కాలేజియూనియను అధ్యక్షురాలుగా ఎన్నికోబడింది. దానికొక కారణం ఉంది- ముక్తి ఇట్టులోని బాలికలు- శేఫాలి, క్షిప్ర, ఉష, తార, ప్రతిమ, పూర్ణిమ, మృణ్మయి, సుషమ మొదలైనవారంతా కలిసి, "మనమంతా స్వయంగా మగపిల్లలవద్దకు వెళ్ళి అడిగితే మనకే వోటివ్వడానికి వారెప్పుడూ నిరాకరించలేరు!" అని ఆలోచించుకున్నారు-

ముక్తికి తప్ప తక్కిన విద్యార్థినులలో ఎవరికీ మగపిల్లలయందు ద్వేషంలేదు- వారు కేవలం ముక్తి మాటలవల్ల ఉద్రేకపడేవారు, ఆ వెంగు అణిగినవెంటనే యథాప్రకారంగా అయిపోతూ ఉండేవారు- విద్యార్థినులు ముక్తికి వోట్లు సాధించే సంరంభంలో విద్యార్థులతో బాగా కలసి మెలసి తిరిగారు- వోట్లు లభించాయి, అయితే ఈ సందర్భంలోనే అనేకమంది విద్యార్థినుల మనస్సులు అనేకమంది విద్యార్థులతో కలిసిపోయాయి.

శేఫాలిని సుబ్బారావుతో పార్కులో తిరుగుతూండగా ముక్తి స్వయంగా చూసింది- సినిమాలో మాధవరావుతో చెయ్యీచెయ్యీ కలిపి కబుర్లాడుతూ తరచు కనబడుతూనేఉంది మృణ్మయి- సుషమతో రవీంద్రనాథ్ పెళ్ళి ఓ మాదిరిగా నిశ్చయమయిపోయింది- ముక్తితో వీరందరూ స్పష్టంగా "మేం జీవితంలో ఆనందం కోరుతున్నాం! సుఖం కోరుతున్నాం!" అని చెప్పేవారు- తమ ఆనందంకోసమె వారు మగపిల్లలతో కాన్-కో ఆపరేషను కాక పూర్తి కో-ఆపరేషన్ చేయవలసిఉంది-

ముక్తి వీరందరి దౌర్బల్యాన్నీ చూచి నవ్వేది- ఆమె అంటూండేది "పశుప్రవృత్తులు మీ మెదడులో ప్రవేశించి మిమ్మల్ని ఇలా లొంగదీసుకోగలిగినట్లయితే, మీరు మనుష్యులుగా లెక్కపెట్టడానికి యోగ్యులుగారు!"

ముక్తి మాటల్ని వారు ఎదిరించేవారుకారు, కాని క్రియమాత్రం తమ ఇష్టంవచ్చినట్లే చేసేవారు, ముక్తి అనేది "మీ నొసళ్ళ మగవాళ్ళ చేతుల్లో కీలుబొమ్మలై పడిఉండమని వ్రాసిఉంది! నాకు బాగా తెలుసు!"

ముక్తికి అన్నీ తెలుసు! అన్నీ తెలిసిఉండి కూడా ఆమె తను "నారి" నని మరచిపోతూ ఉంటుంది- నారీత్వవికాసం పురుషుడు లేనిదే ఎన్నటికీ జరగజాలదు- స్త్రీ జన్మకు సార్థక్యం, ఇతరుల సేవలో తనను అర్పించుకోవడంలో ఉందనీ, నారియొక్క వ్యక్తిత్వం మాతృస్థానాన్ని పొందడంద్వారానే పూర్ణరూపాన్ని పొందుతుందని ఆమె తెలుసుకోలేకుండా ఉంది.

ఈ విషయాలు తన హృదయంలోని నారీత్వం మేలుకున్నాక ఆమె గ్రహించగలిగింది, ఒక్క

వాడు. అనాయాసంగానే ఆమె హృదయంలో సుదర్శనం రూపం వచ్చి చేరింది.

ఆ నాడు రాత్రంతా ఆమెకు నిద్రే లేదు. ఆమె రెండు అరచేతులతోనూ ముఖం మూసుకుని ఎందుకో చాలసేపటివరకు ఏడ్చింది. ఆ పైన స్నానపు గదిలోకి వెళ్లి మొహం, చేతులూ, శుభ్రంగా కడుక్కుని వచ్చాక ఆమెకు ప్రాణం ఎంతో తేలికపడ్డట్టనిపించింది. తెల్లారేముందే ఆమెకు నిద్రపట్టింది. రాత్రి ఆమెకు సుదర్శనం చేతులు తనని కౌగలించుకున్నట్లు కలవచ్చింది. ఇంతలో సుదర్శనం మాయమైపోయాడు. అంతటా అంధకారమే కనబడింది. ఆమెకు నిద్ర మెలుకువ వచ్చింది. ఎప్పుడో సూర్యోదయమైపోయిందని గ్రహించిందామె. గదిలో ఎండలు ప్రవేశించాయి.

... ... ...

సుదర్శనం పేరు ఆమెను ఉలిక్కిపడేట్టు చేస్తూంది. నిజంగా అతడు సుదర్శనమే! అందమైన ముఖం, వేషం అంతా పాశ్చాత్యం. బాగా ఉంటాడు కాని చదువులో ఏం తెలివైనవాడు కాడు. అతడు భాగ్యవంతుడుకూడా కాడు. పెదతన్నగారికి పిల్లలు లేకపోయినందువల్ల ఆయన దగ్గరే ఉంటూ హాయిగా కాలంగడుపుతున్నాడు- తల్లిదండ్రులు చిన్నప్పుడే చచ్చిపోయారు- దుర్వ్యసనాలేం లేకపోయినా అతడి స్వభావం మంచిది కాదు- డబ్బు ఖర్చెయ్యడంలోనూ, ఆడపిల్లల్ని ఏడిపించడంలోనూ మొనగాడు.

అటువంటి సుదర్శనం ప్రేమలో పడేంత చివరకు ముక్తి- విద్యార్థినులు ఆమెను ఎగతాళి చేసేవారు- ముక్తి వారిని లక్ష్యపెట్టేది కాదు-ఆమె అనేది- "నేను మీకుమల్లే వివాహపు సంకెళ్లను నా కాళ్లకు తెచ్చి తగిలించుకోను! ఇదా? ఇదొక ఆట! కాస్సేపు నవ్వుతూ మాట్లాడినంత మాత్రంలో బాధేముంది? మేమిద్దరం పరస్పరం మిత్రులం! ఎవరూ ఎవరికంటె గొప్పా తక్కువా లేదు!"

చివరకు ముక్తి జీవి కల్పనా సౌధాలన్నీ కూలిపోయాయి- ఆమె ఒక రేడియో స్టేషన్‌లో ప్రోగ్రాం డైరెక్టరు పనిచేస్తూంది- ఆమె ఇందులో సంపాదించిన డబ్బంతా ఆ సుదర్శనానికి వెళ్లి చేరుతూంది- మొదటినుంచీ సంగీతమంటే అసహ్యపడే ముక్తి ఇప్పుడు రేడియోలో పాటల ప్రో— [illegible] "సెట్" చేస్తూంది- మొదట్లో ఆమె

## 'ఆనందవాణి'
## ముడిపదార్థాల పోటీ

ఈ పోటీకి సరియైన సొల్యూషను, బహుమానము పొందినవారి నామాలు పై వారపు సంచికలో (28-3-48) ప్రచురిస్తాము.

—మేనేజరు

"సంగీతం ఆడపిల్లల్ని మరింత అజ్ఞానులుగానూ, బలహీనులుగానూ తయారుచేసింది- ఏ పిల్లయినా "గిరిరాజసుతా" అంటూ హార్మోనియం ముందేసుకు పాడుతూ ఉండగా చూస్తే నా, నాకు బలే కోపం వస్తుంది.

ఎట్లాగో రోజులు గడిచిపోతున్నాయి- ఇప్పుడామె కళ్ళలో వెనకటి కాంతి కనబడడం లేదు- ఆమె శరీరంకూడా రోజురోజుకీ చిక్కిపోతూంది- ఆఖరికి అధికమైన పరిశ్రమమూలాన ఆమె జబ్బుపడింది- చూస్తూండగానే ఓ నాడు ఈ లోకంనుంచి సెలవుతీసుకుని వెళ్ళిపోయింది- కొన్నాళ్లకి సుదర్శనం ఆమెను పూర్తిగా మరిచేపోయాడు- ముక్తి డబ్బుతోగాని, ముక్తితో కాదుగా అతని అనుబంధం!

---

### 'బాపూజీ' (బుర్రకథ)

రచన: శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి, నం. 4 మునియప్పిళ్ళ వీధి, కోమలేశ్వరన్ పేట, మదరాసు-2. వెల 2 అణాలు.

మాయటుపాకీ దెబ్బకి గురి ఐ, మనల వీడిపోయిన గాంధిమహాత్ముని అమరచారిత్రక గాథ ఈ అదనులో బుర్రకథరూపంలో వెలువడటం ముదావహం. మహిమాన్వితమయిన ఈ దివ్యజీవితచరిత్ర సహజసుందరమైన మృదుమధురశైలిలో సాగిపోయింది. పండితపామర రంజకమైన ఈ చిన్నిపొత్తం బహుజనాకర్షణీయమై, బహుళవ్యాప్తి కాంచగలదనడం నిస్సందేహం.